తెలుగు దిన పత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
నిజామాబాద్
సోమవారం 18 మార్చి 2024 పేజీలు 8



# భాస్కరునికి చుక్కెదురేనా..?

**ఆవిశ్వాసం విగేందుకు ప్రయత్నాలు**

**ఎన్నికల నోటీఫజకేషన్ సాకుతో ఒత్తిడి**

**క్యాంపులో ఉన్న డిసిసిబి డైరెక్టర్లు**

**"చేయి" ఇస్తున్న అ నేత ఎవరు.?**

**రాజీనామా యోచనలో భాస్కర్.?**

(నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రజాజ్యోతి, ఎడ్ల సంజీవ్)



నిజామాబాద్ ఉమ్మడి జిల్లాతో పాటు బాన్సువాడ నియోజక వర్గంలో తనదైన శైలిలో పావులు కదిపిన డిసిసిబి ఛైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డికి చుక్కెదురు అయ్యేలా ఉంది. అటు జహీరాబాద్ పార్లమెంట్ టికెట్ ఆశించిన ఫలితం లేకుండా పోయింది. మరోపక్క నిజామాబాద్ ఉమ్మడి జిల్లా డిసిసిబి బ్యాంకు ఛైర్మన్ పదవి కూడా "చేయి" జారేలా కనిపిస్తుంది. ఈనెల 21న భాస్కర్ రెడ్డి ఛైర్మన్

మిగతా 2లో..

# ఆ వెంచర్ కథ ఇదేనట...

**వ్యాపారుల తీరుతో బాధితుల బేజారు...**

**డెవలపర్ల పై ఐపి పెట్టాలని ఒత్తిడి...**

**చక్రవడ్డీ ఇవ్వాలని హెచ్చరిక...**

**సిపి చర్యలతో అసలు నిజాలు వెలుగులోకి...**

**కలెక్టర్, సిపి కి రాత పూర్వకంగా గోడు వెళ్లబోసుకున్న బాధితులు..**




(నిజామాబాద్ ప్రతినిధి – ప్రజాజ్యోతి – ఎడ్ల సంజీవ్)

నిజామాబాద్ జిల్లాలో వడ్డీ వ్యాపారుల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. ఇచ్చేది గోరంత... వసూలు చేసేది కొండంత... అన్నట్లుగా మారింది. ఏమని ఎదురు తిరిగితే సెల్ డిడ్ చేసుకున్న భూమికి ఎగనామం పెడుతున్నారు. అసలు సంగతి పక్కన పెట్టి అధిక వడ్డీ, మళ్లీ దానికి చక్ర వడ్డీ అంటూ సెల్ డిడ్ పేరుతో తాకట్టు పెట్టిన భూమిని ఏకంగా కబ్జా చేసుకుంటున్నారు. ఇది ఇప్పుడు నిజామాబాద్ లో వడ్డీ వ్యాపారులకు ఒక ట్రెండ్ గా మారింది. రూ. లక్ష నుంచి రూ. కోట్ల వరకు ఇదే తంతు. ఇటీవల జిల్లాలో

మిగతా 4లో..



# నిజామాబాద్‌లో త్రిముఖ పోరు

**ప్రచారంలో దూకుడు పెంచిన బిజెపి**

**బిఆర్ఎస్ బిసి మంత్రం ఫలించేనా.?**

**కాంగ్రెస్ అభ్యర్థిపై తొలంగని సందిగ్ధం**

**సయోద్యపై కాంగ్రెస్, బిఆర్ఎస్‌లో మల్లాగుల్లాలు**

**హస్తానికి కార్పోరేషన్ పదవుల కేటాయింపు కలిసి వచ్చేనా.?**

ఎన్నికల నగరా మొదలు అయింది. ఇప్పటికే బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు అభ్యర్థులను ఖరారు చేయగా కాంగ్రెస్ పార్టీ ఇంకా కసరత్తు చేస్తుంది. ఈ ఎన్నికలు బీసీ కార్డుపై కొనసాగడం విశేషం. బిజెపి సిట్టింగ్ ఎంపి ధర్మపురి అరవింద్‌కు అవకాశం ఇవ్వగా బిఆర్ఎస్ పార్టీ బిసి మున్నూరు కాపునకు చెందిన మాజీ సీనియర్ ఎమ్మెల్యే బాజీరెడ్డి గోవర్ధన్‌కు అవకాశం దక్కింది. ఇదిలా ఉంటే మరోవైపు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేరును తెరపైకి తెస్తుంది. ఎది ఏమైనప్పటికి నిజామాబాద్ పార్లమెంట్ పోరులో త్రిముఖ పోరు ఖాయం అయింది. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా రాజకీయ పోరు సాగుతుంది. ఈ తరుణంలో నిన్నటి వరకు బిఆర్ఎస్‌లో దూంధాం చేసిన వారు సైతం అటు బిజెపి, ఇటు కాంగ్రెస్ వైపునకు గోడ దూకుతున్నారు. గ్రామ స్థాయిలోని సర్పంచ్ నుంచి మొదలుకుంటే నిన్న శాసన సభ టికెట్లు ఆశించిన వారు సైతం పార్టీ మారడానికి సుముఖత వ్యక్తం చేస్తున్నారు. ఈ తరుణంలో పార్లమెంట్ ఎన్నికలు అయా పార్టీలకు సవాల్‌గా మారాయి. ఇక బిజెపి అభ్యర్థి పూర్తిగా గెలుపు ధీమాను వ్యక్తం చేస్తున్నారు.

(నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రజాజ్యోతి, ఎడ్ల సంజీవ్)

***బిజెపిది గెలుపు ధీమా...***

బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ పూర్తిగా గెలుపు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఎన్నికల ప్రచారంలో జోరు పెంచారు. జగిత్యాలలో ప్రధానమంత్రి మోడీ సభను ఏర్పాటు చేసి నిజామాబాద్ పార్లమెంట్ సమస్యలపై హామి తీసుకోవడమే కాకుండా పసుపు బోర్డుపై స్పష్టత ఇచ్చేందుకు సన్నహాలు చేస్తున్నారు. మరోవైపు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలోని అసంతృప్తివాదులను పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. ఇప్పటికే బిజెపి ఎమ్మెల్యేలు గెలుపొందిన ఆర్మూర్, నిజామాబాద్ అర్బన్ లలో దూకుడు పెంచారు. అలాగే అయా నియోజక వర్గాలలో సైతం పార్టీ క్యాడర్‌ను మరింత

మిగతా 2లో..

# ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ



## పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్, సీ.పీ వెల్లడి

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 17:**
పార్లమెంటు ఎన్నికలను జిల్లాలో ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తెలిపారు. పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ వెలువడిన సందర్భంగా ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల

మిగతా 2లో..

# భాస్కరునికి చుక్కెదురేనా..?

(మొదటి పేజీ తరువాయి..)



పదవిపై డైరెక్టర్లు అవిశ్వాసం పెట్టిన సంగతి తెలిసిందే. అయితే ఇక్కడ అవిశ్వాసం వీగిపోయేలా చేయడం ఇప్పుడు భాస్కర్‌రెడ్డికి, మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డికి సవాల్‌గా మారింది. ఎంపి టికెట్ దక్కకపోగా అవిశ్వాసం ఇప్పుడు కోరకరాని కొయ్యగా మారింది. ఈ తరుణంలో భాస్కరుడు ఏలా బయట పడతారోననే చర్చ రాజకీయ పార్టీలలో కీలకంగా మారింది. రాష్ట్ర వ్యాప్తంగా అవిశ్వాసాల హవా కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీ అయా స్థానిక సంస్థలపై జండా ఎగరవేస్తుంది. నిజామాబాద్ డిసిసిబిపై సైతం అదే జరుగుతుందనే అంచనాలతో రాజకీయ పార్టీల వారు భావిస్తున్నారు. అవిశ్వాసం సంగతి ఏలా ఉన్నా నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో బిఆర్ఎస్ పార్టీకి గడ్డు పరిస్థితులు ఉన్నాయనే చర్చ ముమ్మరం అయింది. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో అవిశ్వాస తీర్మాణ సమావేశం వాయిదా వేయించే పనిలో ఉన్నట్లు కూడా ప్రచారం ఉంది.

### పావులు కదుపుతున్న హస్తం నేత

తిరుగులేని అధిపత్యం చేసిన బిఆర్ఎస్‌కు అ పార్లమెంట్ స్థానాల్లో అభ్యర్థుల కోసం మల్లాగుల్లాలు పడి వెతుక్కోవాల్సి వచ్చింది. చివరికి బిసి మంత్రంతో అభ్యర్థులను ప్రకటించడం ఏలా ఉన్న గెలుచుకోవడమే ఇప్పుడు సవాల్‌గా మారింది. చివరకు బిసి నినాదంతో అధినేత పావులు కదుపుతూ ఇటు నిజామాబాద్‌కు బాజిరెడ్డి గోవర్దన్, అటు జహీరాబాద్‌కు గాలి అనిల్‌కుమార్ పేర్లను ఖరారు చేయడం విశేషం. దీంతో సీనియర్ ఎమ్మెల్యే, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి తనయుడు పోచారం భాస్కర్‌రెడ్డికి చుక్కెదురు అయినట్లే అనిస్తుంది. ఎంపి టికెట్ పోయిన డిసిసిబి ఛైర్మన్ పదవిని కాపాడుకునే పనిలో పడ్డారు. ఇందు కోసం కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించే నేత పంచనా చేరి పావులు కదుపుతున్నారనే ప్రచారం కూడా ఉంది. అయితే చేయి అందించే నేత ఎటువైపు పావులు కదుపుతారనే చర్చ కొనసాగుతుంది. ఇదిలా ఉంటే ఇప్పటికే డైరెక్టర్లతో క్యాంపు ఏర్పాటు చేసిన డిసిసిబి వైస్ ఛైర్మన్, కొంత మంది డైరెక్టర్లు గట్టిగానే పట్టుబడి చక్రం తిప్పుతున్నారు. డైరెక్టర్లలో కొంత మంది ఇప్పటికే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుని అవిశ్వాస తీర్మాణం పెట్టాలనే పట్టుదలతో ఉన్నారు.

### రాజీనామా యోచనలో భాస్కర్.?

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా డిసిసిబి ఛైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి తన ఛైర్మన్ పదవికి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ఇరవై మంది డైరెక్టర్లలో 16 మంది అంటే పూర్తి మెజారిటీ వర్గం క్యాంపులో ఉన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ సంగతి ఏలా ఉన్నా అవిశ్వాస తీర్మాణం పెట్టాలని పట్టుదలతో ఉన్నారు. ఒకవేళ ఇదే జరిగితే ఈనెల 19న తన ఛైర్మన్ పదవికి రాజీనామా చేసేందుకు సన్నద్ధం అవుతున్నట్లు విశ్వాసనీయ సమాచారం. మరోపక్క సొసైటీ నుంచి డైరెక్టర్ అయిన గోర్కంటి లింగం నేతృత్వంలో పలువురు డైరెక్టర్లు కాంగ్రెస్‌లో చేరి ప్రస్తుతం గోవా క్యాంపులో ఉన్నట్లు తెలిసింది. దీంతో అవిశ్వాస సమావేశం జరిగితే నెగ్గడం ఖాయమ అవడంతో ముందుగానే భాస్కర్‌రెడ్డి రాజీనామా చేస్తారని చెబుతున్నారు. ఏదిఏమైనా డిసిసిబి ఛైర్మన్ పదవి సైతం ఖాళీ అవుతందనేది రుడి అయింది. ఇదే జరిగితే తదుపరి ఇంచార్జి ఛైర్మన్‌గా ప్రస్తుతం వైస్ ఛైర్మన్‌గా ఉన్న రమేష్‌రెడ్డికి అవకాశం దక్కుతుందని డైరెక్టర్లు చెప్పుకోవడం గమనర్హం. ఇదే జరిగితే డిసిసిబిపై కాంగ్రెస్ జండా ఎగిరినట్లేనని అ పార్టీ నేతలు చెపుతున్నారు.

# నిజామాబాద్‌లో త్రిముఖ పోరు

(మొదటి పేజీ తరువాయి..)

బలోపేతం చేసే పనిలో పడ్డారు.

### బిఆర్ఎస్‌కు బీటలు...

బిఆర్ఎస్ పార్టీలో లుకలుకలు మొదలు అయ్యాయి. ఎన్నికలకు ముందే ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం, ముఖ్యనేతలు పార్టీ మారడంతో బిఆర్ఎస్ డీలా పడినట్లు కనిపిస్తుంది. పదేళ్ల అధికారంలో ఉన్న సంగతి ఏలా ఉన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో అటువైపు ఎక్కువ మంది దృష్టి సారిస్తున్నారు. మరికొంత బిజెపి వైపునకు మొగ్గు చూపుతున్నారు. సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, కార్పోరేటర్లతో పాటు జడ్పీటీసీలు, ఎంపీపీలు కారు దిగి చేయి ఇచ్చేందుకు సిద్ధం అవుతున్నారు. ఈ తరుణంలో ఎన్నికల కంపెయినర్‌గా పేరున్న కవితను అరెస్టు చేయడంతో జిల్లాలో పార్టీకి పెద్ద దిక్కు లేకుండా పోయింది. మరోపక్క ఏడు నియోజక వర్గాలలో బాల్కొండలో ప్రశాంత్‌రెడ్డితో పాటు జగిత్యాల, కోరుట్లలో బిఆర్ఎస్ గెలిచింది. దీంతో ఈ నియోజక వర్గాలపై ఆశలు పెట్టుకున్నారు. అలాగే ఎంపి అభ్యర్థిగా ఉన్న బాజిరెడ్డి గోవర్ధన్ సోంత నియోజక వర్గం అయిన నిజామాబాద్ రూరల్‌లో కొంత పట్టుంది. ముఖ్యంగా వీటిపైనే ఆశలు పెంచుకున్నట్లు కనిపిస్తుంది. మరోవైపు బిసి మాంత్రం ఫలిస్తుందనే ఆశలో ఉన్నారు. మిగిలిన స్థానాల్లో ఓటమి చెందిన వారు నియోజక వర్గాలకు అంటిముట్టనట్లుగా ఉన్నారు. ఈ తరుణంలో బిఆర్ఎస్ ఎంపి సీటు గెలవడం కత్తిమీద సామే అంటున్నారు. దీనికి తోడు కాంగ్రెస్ అభ్యర్థి ప్రకటిస్తే కానీ అసలు సంగతి బయట పడేలా లేదు.

### "చేయి" ఇచ్చేది ఎవరికి.?

కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని ఎంపి అభ్యర్థిగా ప్రకటిస్తారనే ప్రచారం జరుగుతుంది. పార్లమెంట్ పరిధిలో బిజెపి, బిఆర్ఎస్ బిసి మంత్రంతో పని చేస్తుంటే కాంగ్రెస్ మాత్రం రెడ్డి సామాజిక వర్గం వైపు మొగ్గు చూపడం కొత్త చర్చకు దారి తీస్తుంది. మరోవైపు పార్లమెంట్ స్థానంలోని బోధన్, నిజామాబాద్ రూరల్ లో మాత్రమే కాంగ్రెస్ గెలిచింది. మిగిలిన వాటిలో మూడు బిఆర్ఎస్, రెండు బిజెపి గెలవడంతో పట్టుకోల్పోకుండా కాంగ్రెస్ కొత్త కోణంగా రెడ్డి సామాజిక వర్గంతో పాటు జగిత్యాల జిల్లాలో పట్టున్న జీవన్‌రెడ్డికి అవకాశం ఇచ్చినట్లు కనిపిస్తుంది. మరోపక్క నిజామాబాద్ జిల్లాలో పార్టీలో అంతర్గత పోరు ఎక్కువగా ఉండటం కూడా కొంత కారణం కనిపిస్తుంది. ఈ కోవలోనే నిజామాబాద్ జిల్లా నేతకు కాకుండా జగిత్యాలకు అవకాశం కల్పించినట్లు ప్రచారం జరుగుతుంది. అలాగే జిల్లాలోని అయిదుగురు ముఖ్యనేతలకు కార్పోరేషన్ పదవులను కట్టబెట్టడం వెనుక కూడా ఇదే "హస్తం" ఉన్నట్లు తెలుస్తుంది. ఇలా అసంతృప్తి నేతలను బుజ్జగించి నిజామాబాద్ పార్లమెంట్ పై జండా ఎగరవేయాలనే పావులు కదుపుతుంది. అయితే ఈ ఎన్నికల్లో అంతర్గత కుమ్ములాటలో ఏంత మంది పార్టీ నేలు "చేయి" ఇస్తారోనని చర్చ కూడా ఉంది.

### త్రిముఖ పోరు...

నిజామాబాద్ పార్లమెంట్‌లో త్రిముఖ పోరు ఖాయం అయింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి సిట్టింగ్ ఎంపి ధర్మపురి అరవింద్, రాష్ట్రంలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మున్నూర్‌కాపు సామాజిక వర్గం కావడం విశేషం. గతంలో ధర్మపురి అరవింద్ తండ్రి ధర్మపురి శ్రీనివాస్‌తో బాజిరెడ్డి గోవర్ధన్ వర్గపోరు నడిపే వారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు వర్గపోరు కోనసాగుతునే ఉంది. అప్పుడు తండ్రితో రాజకీయ వ్యవహారం ఉండగా ఇప్పుడు తనయుడితో ఎంపి బరిలో నువ్వా నేనా అన్నట్లు ఇద్దరి మధ్య పోరు కొనసాగుతుంది. కాంగ్రెస్ అభ్యర్థి ప్రకటన తర్వాత పోరు మరింత రసవత్తరంగా మారనుంది. త్రిముఖ పోరులో విజయం ఎవరికి వరిస్తుందో వేచి చూద్దాం.

# ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి..)

సముదాయం సమావేశ మందిరంలో కలెక్టర్, సీ.పీలు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం షెడ్యూల్ వెలువరించిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి తక్షణమే అమలులోకి వచ్చిందని, జూన్ 06 వ తేదీ వరకు ఇది అమలులో ఉంటుందని తెలిపారు. నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26 న నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సీఎంసీ కళాశాలలో కొనసాగుతుందని కలెక్టర్ వివరించారు. 2019 పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ కూడా సీఎంసీ లోనే చేపట్టినప్పటికీ కేవలం నిజామాబాద్ జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోలైన ఓట్లను మాత్రమే ఇక్కడ లెక్కించారని, పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని జగిత్యాల, కోరుట్ల శాసనసభ నియోజకవర్గాల ఓట్లను జగిత్యాలలో లెక్కించడం జరిగిందని గుర్తు చేశారు. ఈసారి మాత్రం నిజామాబాద్ లోక్ సభ స్థానం పరిధిలోని మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో పోలైన ఓట్లన్నీ ఒకేచోట సీఎంసీ లోనే కౌంటింగ్ జరుపుతామని, ఈ మేరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. బాన్సువాడ అసెంబ్లీ సెగ్మెంట్ సహా జిల్లా పరిధిలో మొత్తం ఆరు శాసనసభ నియోజకవర్గాలు ఉన్నాయని వివరించారు. ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చినందున అనుమతులు లేకుండా ఎటువంటి సభలు, సమావేశాలు నిర్వహించరాదని సూచించారు. ముందస్తుగా అనుమతి తీసుకున్న మీదటే సభలు, సమావేశాలు, ఎన్నికల ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎం.సీ.సీ, సర్వేలెన్స్ బృందాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్స్ బృందాలను, ఎం.సీ.ఎం.సీ కమిటీ, ఇతర కమిటీలను ఏర్పాటు చేశామని, నోడల్ అధికారులను నియమించామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించే వారిపై సంబంధిత చట్టాలను అనుసరిస్తూ కేసులు నమోదు చేస్తామని అన్నారు. కోడ్ ఉల్లంఘన గురించి ప్రజలు నేరుగా 1950 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చని, అలాగే సీ-విజిల్ యాప్ ను కూడా ఎన్నికల సంఘం అందుబాటులో ఉంచింద న్నారు. ఈ యాప్ ద్వారా కోడ్ ఉల్లంఘన అంశాలు లైవ్ ఫోటోలు, వీడియోలు తీసి ఈ.సీ దృష్టికి తేవచ్చని సూచించారు. ఎన్నికల నియమావళి అమలు తీరు పర్యవేక్షణకై జిల్లా స్థాయిలో ఇంటెలిజెన్స్ కమిటీని నెలకొల్పామని తెలిపారు. 85 ఏళ్ళు పైబడిన వృద్ధులు, దివ్యాంగ ఓటర్లు ఇంటి నుండి ఓటు వేసే వెసులుబాటు ఉందని, ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన ఐదు రోజులలోపు, అంటే ఏప్రిల్ 22 వ తేదీ లోపు 12-డి ఫారం భర్తీ చేసి బీ.ఎల్.ఓ లకు ఇవ్వాల్సి ఉంటుందని కలెక్టర్ సూచించారు. ఈ మేరకు ముందస్తుగానే వారికి బీఎల్ఓ ల ద్వారా 12 - డీ ఫారంలు అందజేయబడతాయని తెలిపారు. ఎన్నికల విధుల్లో సుమారు 8 వేల మంది వరకు సిబ్బంది పాల్గొంటారని అన్నారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని వర్గాల వారు సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో అదనపు పోలీసు బలగాలతో పాటు, ప్రత్యేక నిఘా ఉంటుందని అన్నారు. పరిస్థితులను బట్టి పోలింగ్ నాటికి వీటి సంఖ్య మారే అవకాశాలు ఉంటాయన్నారు. ఎన్నికల్లో ప్రలోభాలకు ఆస్కారం లేకుండా ఉండేందుకు జిల్లాలో మొత్తం 18 చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వీటిలో అంతర్రాష్ట్ర సరిహద్దులలో నాలుగు ఉమ్మడి తనిఖీ కేంద్రాలు ఉండగా, జిల్లాల సరిహద్దు ప్రాంతాలలో ఆరు చెక్ పోస్టులు, జిల్లాలోనే స్థానికంగా వివిధ ప్రాంతాలలో మరో ఎనిమిది తనిఖీ కేంద్రాలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తామన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రజలు తగిన ఆధారాలు లేకుండా రూ. 50 వేలకు మించి నగదు తో ప్రయాణించవద్దని, తనిఖీలలో జప్తు చేసిన సొమ్మును జిల్లాలో ఏర్పాటు చేసే గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తామని, ఆ కమిటీకి తగిన ఆధారాలు సమర్పించినట్లయితే గ్రీవెన్స్ కమిటీ వాటిని పరిశీలించి నగదు విడుదల చేస్తుందని తెలిపారు. తనిఖీ బృందాలకు ప్రజలు సహకరించాలని సూచించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ ఐ.ఏ.ఎస్ కిరణ్మయి, ట్రైనీ ఐ.పీ.ఎస్ చైతన్య రెడ్డి, అదనపు డీసీపీ కోటేశ్వర్ రావు తదితరులు పాల్గొనారు

## అల్ ఇండియా సెపక్ తక్రా టార్నీ లో క్వార్టర్ ఫైనల్ చేరిన తెలంగాణ యూనివర్సిటీ.విద్యార్థులు

తెలంగాణ యూనివర్సిటీ ప్రజాజ్యోతి మార్చ్ 17: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూల్ జిల్లా ఆదోని లో జరుగుతున్న అల్ ఇండియా యూనివర్సిటీ సెపక్ తక్రా టోర్నమెంట్ లో నిజామాబాదు జిల్లా తెలంగాణ యూనివర్సిటీ జట్టు ఆదివారం క్వార్టర్ ఫైనల్ కు చేరుకుంది. వరుస విజయలతో జిల్లాలోని నిషిత కాలేజ్ క్రీడాకారుడు బి. ఉదయ్ కుమార్ అద్భుత ప్రదర్శన తో క్వార్టర్ సచేరుకుంది.క్వార్టర్ లో రాయాల్సిమ యూనివర్సిటీ జట్టు తో తలపడనుంది. క్రీడాకారుల అద్భుత ప్రదర్శన తో క్వార్టర్ చేరడం టీం కోచ్ గా వ్యవరిస్తున్న జిల్లా సెపక్ తక్రా కార్యదర్శి గాధరి సంజీవ రెడ్డి, యూనివర్సిటీ ఫిసికల్ డైరెక్టర్ డాక్టర్ బి ఆర్ నేత క్రీడాకారులకు అభినందనాలు తెలుపుతూ విజయం సాధించాలని సూచించారు.



## ముఖ్యమంత్రి ని కలిసిన రాష్ట్రా ఖనిజాల అభివృద్ధి చైర్మన్



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 17:** బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్ రాష్ట్ర ఖనిజాల అభివృద్ధి సంస్థ చైర్మెన్‌లి గా నియమింపబడిన సందర్భంగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ని వారి నివాసం లో కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపడం జరిగినది. వారితో పాటు మాజీ జిల్లా సర్పంచ్ ల సంగం అధ్యక్షులు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు గోర్త రాజేంధర్ గారు పాల్గొన్నారు.

## రాజారామ్ స్టేడియం వాకర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని అభినందించిన -అర్బన్ ఎమ్మెల్యే



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 17:** నాగారం రాజారామ్ స్టేడియం వాకర్ అసోసియేషన్ కు జరిగిన అధ్యక్షా, కార్యవర్గ ఎన్నికల్లో మఠం రవి అధ్యక్షులు గా గెలుపొందడం జరిగింది, దీపక్ ఉప అధ్యక్షులుగా, ఈశ్వర్ కార్యదర్శిగా, గంగాధర్ అకౌంటెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు, వీరిని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గారు తన కార్యాలయంలో సన్మానించి అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మఠం పవన్, ఆనంద్,గిరి, సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశిలించిన బోధన్ ఎమ్మెల్యే

**బోధన్ మర్చ్ 17(ప్రజా జ్యోతి )** నిన్నరాత్రి కురిసిన అకాల వర్షానికి బోధన్ మండలం లోని నాగన్ పల్లి,సాలుర క్యాంపు గ్రామాల్లో దెబ్బతిన్న వరి,మొక్కజొన్న పంటలను మన బోధన్ శాసన సభ్యుడు సుదర్శన్ రెడ్డి గారు పరిశీలించారు.అనంతరం రైతులతో మాట్లాడి ప్రభుత్వం ద్వార నష్టపరిహారం అందించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సంధర్భంగా వ్యవసాయ అధికారి గంగారెడ్డి తో మాట్లాడి నష్టం జరిగిన పంటలను సారిగా అంచాన వేయలని ఆదెశించారు . రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని సుచించారు . రైతులకు నకిలి విత్తనాలు అందిస్తే అధికారులపై చర్యలు తప్పవన్నారు.గాత ప్రభుత్వలు రైతులకు తిరాని ఆన్యయం చెసారని విమర్శిచారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షమనికి కట్టుబాడి ఉందాని అన్నరు ఈ కర్యక్రమంలొ భోధన్ మండల నాయకులు కర్యకర్తలు పాల్గొన్నరు.



# మీడియా సెంటర్ ను ప్రారంభించిన కలెక్టర్



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 17:** పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)లోని రూమ్ నెం.28 లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సీ.ఎం.సీ)ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తో కలిసి ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎంసిఎంసి పనితీరుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనలు వంటి వాటిని సకాలంలో ఆమోదిస్తూ, మంజూరు చేయాలని సూచించారు. షాటిలైట్ ఛానెల్స్ లో వచ్చే వార్తలను పూర్తిస్థాయిలో రికార్డు చేయాలని అన్నారు. వార్తా పత్రికలు, ఈ-పేపర్‌లు, టెలివిజన్ ఛానెల్‌లు, స్థానిక కేబుల్ నెట్‌వర్క్‌లు, సోషల్ మీడియా, మూవీ హౌస్‌లు, సంక్షిప్త సందేశాలు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంసిఎంసి నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాల్సి ఉంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టిసారించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేసారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని కలెక్టర్ కోరారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ ఐ.ఏ.ఎస్ కిరణ్మయి, ట్రైనీ ఐ.పీ.ఎస్ చైతన్య రెడ్డి, అదనపు డీసీపీ కోటేశ్వర్ రావు, జిల్లా పౌర సంబంధాల అధికారిణి ఎన్.పద్మశ్రీ, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఎన్నికల పర్యవేక్షకుడు పవన్, సిబ్బంది పాల్గొన్నారు.

## రుద్రూర్ బస్టాండ్ ప్రాంగణంలో మరుగుదొడ్లు కరువు....

- ప్రయాణికులకు తప్పని తిప్పళ్ళు....
- పట్టించుకోని ఆర్టీసీ అధికారులు...



**రుద్రూర్, మార్చ్ 17 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణం లో మరుగుదొడ్లు కరువయ్యాయని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. బస్టాండ్ ప్రాంగణంలో మరుగుదొడ్లు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.ఆదివారంబస్టాండ్ ప్రాంగణాన్ని బోధన్ ఆర్టీసీ అధికారులు పరిశీలిం చారు. స్థానిక బిజెపి నాయకులు మాట్లాడుతూ.. ఇంత పెద్ద మండలంగా పెరుగాంచిన రుద్రూర్ బస్టాండ్ ప్రాంగణంలో కనీస వసతులు కరువయ్యా యని అన్నారు. ముఖ్యంగా ప్రయాణికులకు మరుగు దొడ్లు లేవని, ఉన్న మరుగుదొడ్లు అస్తవ్యస్థంగా ఉన్నాయని అన్నారు. ఆర్టీసీ అధికారులు నామ మాత్రంగా వచ్చి చూసి వెళ్తుంటారన్నారు. కానీ ఈ విషయం పై పలుమార్లు విన్నవించిన పట్టుంచుకున్న దాఖలాలు లేవన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు వెంటనే స్పందించి బస్టాండ్ ప్రాంగణంలో ప్రయాణికులకు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలనీ వారు కోరారు.

# ఎన్నికల ప్రచార సభలకు ముందస్తుగానే అనుమతి తీసుకోవాలి

## రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్, సీ.పీ సూచన



నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 17: ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు, ఇతర కార్యక్రమాల కోసం ముందస్తుగానే దరఖాస్తు చేసుకుని అనుమతి పొందాల్సి ఉంటుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్, సీ.పీలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పార్లమెంటు ఎన్నికలలో ఓటింగ్ శాతం పెరిగేలా రాజకీయ పార్టీల తరపున కృషి చేయాలని కోరారు. కేంద్ర ఎన్నికల సంఘం లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని అన్నారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు, అభ్యర్థులకు ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు అందిస్తామని, అయితే కనీసం 48 గంటల ముందు సువిధ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలులేదని అన్నారు. మతం, కులం, ప్రాంతీయ అంశాలను ప్రస్తావిస్తూ విద్వేషాలు చెలరేగేలా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడంపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాల్లో, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ప్రచారం నిర్వహించరాదని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎం.సి.సి, సర్వేలెన్స్ బృందాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్సు బృందాలను, ఎం.సీ.ఎం.సీ కమిటీ, ఇతర కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి-విజిల్ యాప్ ద్వారా చేయవచ్చని సూచించారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడినందున రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు,ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ పెట్రోల్ బంక్ తదితర పబ్లిక్ ప్లేస్ లలో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగించాలన్నారు. కాగా, జిల్లాలో కరపత్రాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ముద్రించే సమయంలో ప్రింటింగ్ ప్రెస్ ఫోన్ నెంబర్, అదేవిధంగా ఎవరు ప్రింట్ చేయమన్నారు వారి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా పేర్కొనాలని , ఈ అంశాన్నిఅన్ని ప్రింటింగ్ ప్రెస్ యజమానులు పాటించాల్సి ఉంటుందన్నారు. అలాగే ఎన్నికల ప్రచార ప్రకటనలు, కరపత్రాలలో ముద్రించే అంశాలు, ఇతర ప్రచార అంశాలకు సంబంధించి తప్పనిసరిగా ఎం.సీ.ఎం.సీ ద్వారా ముందస్తుగానే అనుమతి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, దీనిని పరిగణలోకి తీసుకొని సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన రేట్ చార్ట్ ప్రకారం ఎన్నికల వ్యయాన్ని లెక్కించడం జరుగుతుందన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ ఐ.ఏ.ఎస్ కిరణ్మయి, ట్రైనీ ఐ.పీ.ఎస్ చైతన్య రెడ్డి, అదనపు డీసీపీ కోటేశ్వర్ రావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## కష్టపడే వాళ్ళకి తప్పక ఫలితాలు ఉంటాయి

- రుద్రూర్ లో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు.....



**రుద్రూర్, మార్చ్ 17 (ప్రజా జ్యోతి) :**
పార్టీ కోసం కష్టపడే వాళ్ళకి తప్పక ఫలితాలు ఉంటాయని రుద్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట అరుణ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బాన్సువాడ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు కాసుల బాలరాజ్ ను తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో టపాకాయలు పేల్చి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీలో కష్టపడ్డ వాళ్ళకి తప్పక ఫలితం లభిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జెండా పట్టడానికి భయపడే ఆ రోజుల్లో బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కాసుల బాలరాజ్ కు ఇలాంటి హోదాలు ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నడిపింటి నగేష్, పార్వతి ప్రవీణ్, నిస్సార్, కుర్మాజీ సాయిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ని సన్మానించన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 17:**
నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ గా నియమించినందుకు మానాల మోహన్ రెడ్డి మాజీ మంత్రి,బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ని మర్యదపర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది.

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ శ్రీమతి&శ్రీ ఆకుల లలిత-రాఘవేందర్

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 17:**
మన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి (జీవో) విడుదల చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఎనుముల రేవంత్ రెడ్డి మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషిచేసిన బీసీ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ మరియు ఐటీ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు .దేవాదాయశాఖ మంత్రివర్యులు కొండ సురేఖ మురళి . శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క .మరియు సహచర మంత్రులకు కృతజ్ఞతలుతెలిపారు.




# ఆ వెంచర్ కథ ఇదేనట...

(మొదటిపేజీ తరువాయి..)
చర్చనీయాంశంగా మారిన జే జే డెవలపర్సు వ్యవహారంలో జరిగిన వడ్డీ చక్ర వడ్డీ తతంగం అంతా ఇంతా కాదు. ఈ వెంచర్ వడ్డీ చక్ర వడ్డీతో ఫైనాన్సియర్స్ ఆడుకుంటే, డెవలపర్సు బాధితులతో ఆడుకున్నారు. 2020 ఫిబ్రవరిలో మొదలు అయిన ఈ కథకు ముగింపు బోర్డు ఎప్పుడు పెడుతుందో మాత్రం అంతు చిక్కడం లేదు. జే జే డెవలపర్లు కలెక్టర్, సిపి కి మరోమారు ఫిర్యాదు చేసిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.

### ఇది కథ...

నిజామాబాద్ నగరంలోని మాధవ నగర్ బైపాసు రోడ్డులో రియల్ వెంచర్ చేసి 60 మంది నుంచి రూ.10.50 కోట్ల వసూళ్లకు పాల్పడిన డెవలవర్స్, ఆ తరువాత ఫైనాన్షియర్స్ తో చేతులు కలపడంతో వడ్డీ వ్యాపారంలో ఇరుకున్నారు. రెండున్నరేళ్ల గా సాగుతున్న ఈ తంతు బాధితులు రోడ్డు ఎక్కడంతో అసలు కథ బయటకు వచ్చింది. వీరి ఫిర్యాదు మేరకు స్పందించిన పోలీసు కమిషనర్ కల్మేశ్వర్ స్పెషల్ బ్రాంచ్ అధికారులతో విచారణ చేయించారు. న్యాయ సలహా మేరకు పట్టేదారులతో పాటు జేజే డెవలపర్స్ పై డిచ్పల్లి పోలీసులు కేసు నమోదు చేసారు. డిచ్పల్లి సిఐ మల్లేష్ పలువురు బాధితులతో పాటు డెవలపర్స్, పట్టేధారుల నుంచి సమాచారం సేకరించారు. రియల్ ఎస్టేట్ వెంచర్ కు అనుమతులు రాకపూర్వమే జే జే డెవలపర్స్ అనేకమంది బాధితులకు ప్లాట్లు విక్ర యించి ఒప్పంద పత్రాలు, రసీదులు రాసి ఇచ్చారు. ఇలా సుమారు రూ.10.50 కోట్ల రూపాయలు సేకరించినట్లు తేలింది. ఆ డబ్బు పట్టేదారులకు చెల్లించారు. ఆ తర్వాత కరోనా ప్రభావంతో ప్రభుత్వం లాక్ డౌన్ విదించగా విధిలేని పరిస్థితుల్లో మిగిలిన మొత్తాన్ని సర్దుబాటు చేయలేక డెవలపర్స్ అయిన కరుణాకర్ రెడ్డి, గోపిచంద్రారెడ్డి, జీ శ్రీనివాస్ రెడ్డి, రవిచంద్ర రెడ్డి, ధనుంజయ్ రెడ్డి దిక్కుతోచని పరిస్థితు ల్లో పడ్డారు. ఒప్పందం మేరకు తమకు డబ్బులు చెల్లించాలని పట్టేదారులు ఒత్తిడి పెంచడంతో గత్యం తరం లేక ఫైనాన్షియరైన ప్రకాష్ రెడ్డిని రూ.5.50 కోట్ల అప్పు కోసం సంప్రదించారు. సమ్మతించిన ఆయన 2020 సం.లో మే నెలలో రెండు కోట్లు, జూన్ లో కోటి రూపాయలు అప్పుగా ఇవ్వగా, ప్రకాశ్ రెడ్డికి సంబంధించిన ఏలేటి రాజేష్ రెడ్డి, బొంపల్లి రాజేష్ అనే వ్యక్తుల పేరిట ఈ 16 ఎకరాల18 గుంటల భూమిలో నుంచి మూడు ఎకరాలను పట్టే దారుల నుంచి నేరుగా రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారు. తిరిగి డెవలపర్స్ ఆగస్టు నెలలో ప్రకాష్ రెడ్డి నుంచి రెండు కోట్లు, అక్టోబర్ లో 50 లక్షలు అప్పు తీసుకున్నారు. ఈ మేరకు సెక్యూరిటీ కింద మరో రెండు ఎకరాల భూమిని ముసుకు సవిత, కొరిపల్లి పుష్పలత పేరిట రిజిస్ట్రేషన్ చేయించారు. ఇలా మూడవ కిస్తూ చెల్లించే సమయంలో ఇందూరి నరేష్, ఇందూరి శ్రీనివాస్ ల వద్ద నుంచి డబ్బులు సర్దుబాటు చేసుకొని భూమి రిజిస్ట్రేషన్ చేయించారు. ఆ తరువాత ఈ రియల్ వెంచర్ లోకి కొత్త ఫైనాన్షియర్లు అడుగు పెట్టారు. చివరి వాయిదా సమయంలో డెవలపర్స్ సుమారుగా రూ.14.70 కోట్ల సర్దుబాటు కోసం రంజిత్ రెడ్డి అండ్ గ్రూప్ ను సంప్రదించారు. వారి వద్ద నుంచి దశలవారీగా రూ.14 కోట్ల 70 లక్షలు అప్పుగా తీసుకొని 12 ఎకరాల ఏడు గుంటల భూమిని సెక్యూరిటీ కింద రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చారు. ఈ భూమిలో 12 వేల 120 గజాల విస్తీర్ణంలో 60 ప్లాట్లను విక్రయించినట్లు సదరు గ్రూప్ సభ్యులకు తెలియజేశారు. అంతేగాక ప్రకాష్ రెడ్డి వద్ద తీసుకున్న అప్పుకు గానూ ఐదు కోట్ల రూపాయలు తిరిగి చెల్లించారు.

### డ్యామిట్ కథ అడ్డం తిరిగిందిలా

ప్లాట్లు కొనుగోలు చేసిన 60 మంది తమ పేరిట రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని డెవలపర్స్ పై ఒత్తిడి పెంచారు. ఈ మేరకు వారికి రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని డెవలపర్స్, ఫైనాన్షియర్ల ను కోరగా, ఈ భూమితో మీకు ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు. ఇదే సమయంలో తనకు డెవలపర్స్ నుంచి మరో కోటిన్నర వడ్డీ రావలసి ఉందని తన అనుచరులతో ఆ భూమిలో ఫెన్సింగ్ చేయించిన ప్రకాష్ రెడ్డి, ఫైనాన్షియర్ల తో బాహాబాహీకి దిగారు. దీంతో ఈ తతంగం బజారున పడింది. రెండు గ్రూపులుగా ఉన్న ఫైనాన్సియర్స్ మరింత వివాదం చేశారు. అయినప్పటికీ ఈ లే అవుట్ వెంచర్ కు అనుమతి రాగ పార్ట్ -1 ఇందూరి నరేష్ కుమార్, ఇందూరి శ్రీనివాస్, పార్ట్ -2 లో ఎస్ వి కన్స్ట్రక్షన్స్ పేరిట పార్టిషన్ డీడ్ చేసుకున్న ఫైనాన్షియర్లు, డెవలపర్స్ తో పాటు ప్లాట్లు కొనుగోలు చేసిన బాధితులను మాత్రం ముప్పు తిప్పలు పెట్టారు. రిజిస్టర్డ్ దస్తావేజు లేకపోవడంతో ఇటు డెవలపర్స్, అటు ప్లాట్లు కొనుగోలు చేసిన వ్యక్తులు ఫైనాన్షియర్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ప్రాధేయపడ్డారు. అయినప్పటికీ వారు కనికరించకపోవడంతో బాధితులు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తో పాటు సిపి కల్మేశ్వర్ ను ఆశ్రయించారు. అధికారులు సానుకూలంగా స్పందించడంతో ఈ వ్యవహారం కాస్త ఒక్కసారిగా మలుపు తిరిగింది. డెవలపర్స్, ఫైనాన్షియర్ల మధ్య తలెత్తిన విభేదాలతో కుట్రకోణం ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుంది.

### ఒక్కటైన బాధితులు

రింగ్ మాస్టర్ గా పేరొందిన ఓ ప్రముఖ ఫైనాన్షియర్ విభజించు- పాలించు అనే విధానాన్ని ఆచరణలో పెట్టి బాధితుల మధ్య చీలిక తీసుకువచ్చారు. కొందరిని తమకు అనుకూలంగా మలచుకొని మిగిలిన వారిని మోసం చేసే ప్రయత్నం చేశారు. అయితే సిపి కల్మేశ్వర్ తీసుకున్న చర్యలతో బాధితుల్లో నమ్మకం పెరిగింది. దీంతో ప్లాట్లు కొనుగోలు చేసి సర్వస్వం కోల్పోతున్న బాధితులంతా ఏకతాటిపైకి వచ్చారు. తమ వద్ద ఉన్న ఆధారాలను పోలీసులకు అందజేస్తున్నారు. ఈ పరిణామంతో ఫైనాన్షియర్ల మధ్య విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది. అనవసరం గా రచ్చకెక్కి పరువు తీసుకునే బదులుగా డెవలపర్స్ తో పాటు ప్లాట్లు కొనుగోలు చేసిన వారితో రాజీ కుదుర్చుకోవాలని కొందరు పట్టుబడుతున్నట్లు తెలిసింది. అయితే ఇందుకు కూల్ డ్రింక్స్ వ్యాపారితో పాటు మరో ముఖ్య డాక్టర్ విముఖత వ్యక్తం చేస్తూ అధికార పార్టీకి చెందిన ఓ ద్వితీయ శ్రేణి నేతను ఆశ్రయించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈత తంగం పూర్తిగా తెలిసిన ఆ నాయకుడు సైతం వారికి రాజీ కుదుర్చుకోవాలని సలహా ఇచ్చినట్లు సమాచా రం. ఇందులో ఎవరు కలుగజేసుకోరని, అనవసరం గా ఈ వివాదాన్ని పెద్దదిగా చేసుకునే బదులు ఇచ్చిన అప్పును తిరిగి రాబట్టుకొని భయట పడితే అందరికీ మేలని హితబోధ చేయడంతో వారు కంగుతినాల్సి వచ్చింది.

## ఆర్.టి.సి బస్టాండ్ / రైల్వేస్టేషన్ ప్రాంతంలో నేరాల నియంత్రణకు కార్యచరణ ఏర్పాటు : పోలీస్ కమీషనర్ వెల్లడి

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 17:**
నిజామాబాద్ టౌన్ పరిధిలోని ఆర్.టి.సి బస్టాండ్ మరియు రైల్వే స్టేషన్ ప్రాంతాలలో ఈ మధ్యకాలంలో వ్యభిచారం, దొంగతనాలు, స్నాచింగ్ లు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఈ మధ్య ఒక హత్యకేసు నమోదు కావడం జరిగింది. నేరాలు ఎక్కువగా జరుగుతున్ననేపద్యంలో ఇందులో భాగంగా నేరాల నియంత్రణకోసం తేది: 16-3-2024 నాడు నిజామాబాద్ పోలీస్ కమీష నర్ శ్రీ కల్మేశ్వర్ సింగెనవర్, ఐ.పి.యస్., గారు ఆర్.టి.సి బస్టాండ్ / రైల్వే స్టేషన్ ప్రాంతాలను క్షుణ్ణంగా పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ చుట్టుప్రక్కల ప్రాంతాలలో మరియు ఆర్.టి.సి బస్టాండ్ / రైల్వేస్టేషన్ ప్రాంతాలలో వ్యభిచారం నిర్వహణ, మనుషులను డైవర్షన్ కు గురిచేసి దొంగతనాలు, వస్తువులను పట్టుకొని గుంజుకొని పోవడం, గొలుసు దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఈ కేసులు ఎక్కువగా మహిళలు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, అందుకోసం ఈ నేరాల నియంత్రణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందుకోసం ఆర్.టి.సి బస్టాండ్ నుండి రైల్వే స్టేషన్ వరకు గల రోడ్డు మార్గంలో ప్రత్యేక పోలీసు సిబ్బందిని ఏర్పాటు మరియు గుర్తించబడిన ఆటోస్టాండ్స్, ద్విచక్రవాహనాలు / కార్లు పార్కింగ్ చేయు స్థలాలలో మఫ్టీ డ్రెస్లో ( సివిల్ డ్రెస్ ) పోలీస్ సిబ్బందిని ఏర్పాటుచేస్తున్నాట్లు,ఈ మార్గంలో అక్రమంగా వాహనాలు పార్కింగ్ చేసినట్లయితే అట్టి వాహనాలను సీజు చేయడం జరుగుతుంది. ఈ మార్గంలో రోడ్డు ఆక్రమణ చేసే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.



## ఆంజనేయ స్వామికి హనుమాన్ స్వాముల ప్రత్యేక పూజలు....

**రుద్రూర్, మార్చ్ 17 (ప్రజా జ్యోతి) :**
నసురుల్లాబాద్ లోని ప్రధాన రహదారి ప్రక్కన గల సారాపురం హనుమాన్ ఆలయంలో రుద్రూర్ గ్రామానికి చెందిన హనుమాన్ మాలధారణ స్వాములు ఆంజనేయ స్వామి వారికీ సిందూర పూజ, అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రహదారి గుండా ఉన్న వానర సైన్యం (కొతి)లకు పండ్లు పెట్టారు. ఈ పూజా కార్యక్రమంలో ఉమాకాంత్ స్వామి, శ్రావణ్ స్వామి, శ్రీకాంత్ స్వామి, దమ్మ సాయి స్వామి, శ్రీను స్వామి, గోపి స్వామి, రవి స్వామి, శివ స్వామి తదితర స్వాములు పాల్గొన్నారు.



# భారతీయులను చరిత్ర హీనులుగా చిత్రీకరించే ప్రయత్నాలను తిప్పి కొట్టాలి : డాక్టర్ బొమ్మరాజు సారంగపాణి

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 17:**
75 సంవత్సరాల స్వతంత్ర భారత చరిత్రలో పాఠ్య పుస్తకాల నుంచి మొదలుకొని పత్రికలు మరియు ఇతర ప్రచార మాధ్యమాల ద్వారా కుహనా లౌకిక మేధావులు కమ్యూనిస్టు రచయితలు విదేశీ విభజన భావజాలంతో భారతీయుల యొక్క అద్వితీయమైన వాస్తవ చరిత్రను మరుగున పడవేసే ప్రయత్నాన్ని చేశారు చేస్తూనే ఉన్నారని ఇలాంటి ప్రయత్నాలను సమర్థవంతంగా తిప్పి కొట్టాలంటే భారతీయులందరూ వాస్తవంతో కూడిన భారత చరిత్రను అధ్యయనం చేయాలని డాక్టర్ బొమ్మరాజు సారంగపాణి వ్యాఖ్యానించారు.

ఇతిహాస సంకలన సమితి ఇందూరు ఆధ్వర్యంలో నిర్వహించిన భారత దేశ చరిత్రలో వక్రీకరణలు వాస్తవాలు అనే అంశం మీద ఉపన్యాస కార్యక్రమానికి ప్రధాన వక్త గా హాజరైన ఆయన మాట్లాడుతూ ఈ దేశం కోసము తమ యొక్క సర్వస్వాన్ని త్యాగం చేసి బ్రిటిష్ లు మరియు మొగలిల చేతిలో అతి పాశవికంగా చంపబడ్డ స్వాతంత్ర వీర సావర్కర్, చత్రపతి శివాజీ, మహారాణా ప్రతాప్, భగత్ సింగ్ ,చంద్రశేఖర్ ఆజాద్ వంటి ఎందరో మహనీయుల యొక్క జీవిత చరిత్రలను భారతీయులకు తెలియకుండా అణగదొక్కే ప్రయత్నం జరిగిందని. విదేశీ విధ్వంసక చక్రవర్తులు అక్బర్ మరియు ఔరంగజేబు వంటి వారిని టిప్పు సుల్తాన్ వంటి క్రూరులను మహోన్నతమైన వ్యక్తులుగా చిత్రీకరించే ప్రయత్నాలు ఈరోజుకి జరుగుతున్నాయని ఇలాంటి



దౌర్భాగ్యపు అజ్ఞానం నుంచి మనల్ని బయటపడవేసేది కేవలం ఆధారాలతో కూడిన మరియు జాతీయవాద దృష్టితో రాయబడ్డ వాస్తవ చరిత్ర మాత్రమేనని అందుకని భారతీయులందరూ నిజమైన చరిత్రను తెలుసుకోవడం కోసం అధ్యయనాన్ని ప్రారంభించాలని జాతీవాద దృష్టి కోణంతో రాసిన పుస్తకాలను చదవాలని మనకు తెలిసిన నిజాలను మన చుట్టూ ఉన్న వాళ్లకి చెప్పాలని అప్పుడే మన భవిష్యత్తులో మళ్లీ పరతంత్రం లోకి వెళ్లకుండా ఆత్మవిశ్వాసం నిర్మాణం అవుతుందని సూచించారు.

ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన డాక్టర్ వడ్డీ విజయ సారథి మాట్లాడుతూ కమ్యూనిస్టులు పథకం ప్రకారంగా భారతీయుల మెదలలో విదేశీ విషయాన్ని నింపుతూ వచ్చారని పాఠ్యపుస్తకాలలో దేశద్రోహులని మహనీయులుగా దేశభక్తులను విద్రోహశక్తులుగా చిత్రీకరించేందుకు తమ యొక్క మొత్తం మేధస్సును అబద్ధాలు చెప్పడం కోసమే వాడారని ఇన్నేళ్లకు భారతీయులకు తమదైన వాస్తవ చరిత్రను తెలుసుకునే మంచి రోజులు ఇప్పుడిప్పుడే ప్రారంభమయ్యాయని ఈ ఉత్సాహాన్ని ,ఆసక్తిని ఇలాగే కొనసాగించాలని ప్రతి గ్రామము ప్రతి జిల్లాలోని దేశభక్తులు మరియు ఆనాడు జరిగిన స్వాతంత్ర సంగ్రామము ఇక్కడి ప్రాంత ప్రజలు ఎదుర్కొన్న అరాచకాలను అధ్యయనం చేసి భవిష్యత్తు తరాలకు అందజేయాలని ఆయన సూచించారు చరిత్రకు ఎర్ర తెగులు పుస్తకము ప్రతి భారతీయుడు చదవదగిన పుస్తకం అని ఆ పుస్తకంలో కమ్యూనిస్టులు ఎంత పాశవీకంగా చరిత్రను వక్రీకరించారో తెలియజేశారని ప్రతి గ్రామ గ్రామాన ఆ పుస్తకం గురించిన చర్చ జరగాలని ఆయన ఆవుతులందరినీ కోరారు.

ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీమతి పిఎస్ఎం లక్ష్మీ మాట్లాడుతూ చరిత్ర కోసమే పునరంకితమైన అతిపెద్ద సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమం వేదిక మీద తాను రాసిన పుస్తకం పరిచయం జరగటం అదృష్టంగా భావిస్తున్నానని.... ఇందూరు జిల్లా ఎంతో ఆధ్యాత్మిక వైభవం కలిగిన జిల్లా అని ఇక్కడ ప్రతి గ్రామంలో ఎంతో చరిత్ర కలిగిన దేవాలయాలు ఉన్నాయని వాటన్నిటి గురించి ఈ జిల్లా ప్రజలు అధ్యయనం చేయాలని అలా చేసేవారికి తన పుస్తకం కూడా ఎంతో కొంత ఉపయోగపడుతుందని ఆవిడ తెలిపారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా సీనియర్ చరిత్ర పరిశోధకులు కందకుర్తి యాదవరావు వ్యవహరించారు. కార్యక్రమంలో ఇతిహాస సంకలన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కందకుర్తి ఆనంద్, చిలుముల మోహన్ దాస్, దర్భస్తు రాధ, భూపతి,రిషి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అప్రమత్తంగా ఉండాలి



**ధర్పల్లి (ప్రజాజ్యోతి) 17 మార్చి**
ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్ సూచించారు శనివారం రోజు సాయంత్రం కురిసిన వడగండ్ల వర్షానికి పలుచోట్ల పంట పొలాలు దెబ్బతిన్నాయి దీంతో వ్యవసాయ అధికారుల బృందం ఆదివారం రోజు రామడుగు కోటాలపల్లి తదితర గ్రామాల్లో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు మరో నాలుగు రోజులపాటు వర్ష సూచన ఉన్న కారణంగా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఆయన సూచించారు కోతకు వచ్చిన పంట పొలాల్లో మీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సలహా ఇచ్చారు వరికుప్పలపై టార్పాలిన్ కవర్లను కప్పి ధాన్యం రాశులను సురక్షితంగా కాపాడుకోవాలని సూచించారు.

## కాసుల బాలరాజ్ తెలంగాణ అగ్రో చైర్మన్ పదవి ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీలో సంబరాలు

**కోటగిరి, మార్చి 17, ప్రజా జ్యోతి.**
కోటగిరి మండలం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాసుల బాలరాజు తెలంగాణ ఆగ్రో చైర్మన్ ఇచ్చినందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ కలిసి ఆదివారం కృతజ్ఞతలు తెలియజేస్తూ కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీట్లను పంచుతూ టపాకాయలు కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన వారికి ఫలితం దక్కుతుందని వారన్నారు కాంగ్రెస్ పార్టీలో బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేసిన కాసుల బాలరాజు తెలంగాణ ఆగ్రో చైర్మన్ పదవి ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటగిరి మండల అధ్యక్షులు షాహిద్, ఎంపీటీసీ కొట్టం మనోహర్, మాజీ ఎంపీపీ సునీత శ్రీనివాస్, కోటగిరి విలేజ్ ప్రెసిడెంట్ నాయుడు వేణు, కిసాన్ కేత్ డిస్టిక్ ప్రెసిడెంట్ మరియు కప్ప గణేష్ ముదిరాజ్, హైమద్, మండల ఉపాధ్యక్షులు కాదు ఎత్తు అబ్బాయ్ గారు కూచి శ్రీనివాస్ గారు యాజ్ కర్పూర ఆనంద్, ముచ్చపేట రాజయ్య, జంగం సాయిల్, కోటగిరి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు సంబరాలు చేసుకోవడం జరిగింది ఎత్తండ అబ్బయ్య కాంగ్రెస్ పార్టీ నాయకుల తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ చైర్ పర్సన్ గా వినీత పవన్ నే కొనసాగించాలి

**నిజామాబాదు ప్రజాజ్యోతి మార్చ్ 17:**
మున్సిపల్ చైర్ పర్సన్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయిందని కౌన్సిలర్లు పొద్దుటూరి మురళీధర్ రెడ్డి, బదాం రాజ్ కుమార్ ,,డార్లింగ్ రమేష్ లు తెలిపారు. పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవనం యందు శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ స్పందించి న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని కోరినారు. . మున్సిపాలిటిలో మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత పై ఈనెల నాల్గవ తేదీ మున్సిపల్ కార్యాలయం అవిశ్వాస తీర్మాణానికి సమా వేశము నిర్వహించినారు. ఇట్టి సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి, మున్సిపల్ కమీషనర్ ఆధ్యరములో జరిగినది. అని, మున్సిపల్ యందు మున్సిపల్ కౌన్సిలర్ ల సంఖ్య 36 సభ్యులు ,ఎక్స్ అఫిషియ గా ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కల్గియున్నారు. కావున మొత్తం సభ్యుల సంఖ్య 37గా కల్గియియింది. కావున అవిశ్వాసానికి కావలసిన సంఖ్య 2/3 వంతు కావలసి యున్నందున.. మొత్తం సభ్యుల సంఖ్య 25 సభ్యులు




కావలసి ఉంటుంది అని అన్నారు.. అవిశ్వాసము నెగ్గడానికి ఆర్ డి ఓ నిర్వహించిన ఓటింగ్ లో 25 సభ్యులు పాల్గొని అందులో 24 మంది సభ్యులు మాత్రమే అవిశ్వాసానికి మద్దతుగా చేతులు ఎత్తి మద్దతు తెలిపినారని. అన్నారు.. ఎక్స్ అఫిషియ అయిన ఎమ్మెల్యే తటస్థముగా ఉండటము వలన అవిశ్వాసానికి కావలసిన సంఖ్య 25 కు సరిపోనందున, మున్సిపల్ చైర్ పర్సన్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తిర్మాణము వీగి పోయింది ఇట్టి విషయముపై జిల్లా కలెక్టర్ ను సైతం ఆ మరుసటి రోజు 5వ తేదీ కలిసి తిరిగి మున్సిపల్ చైర్పర్సన్ గా పండిత్ వినీత పవన్ ని కొనసాగించాలని కోరినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు పండిత్ ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన దుపల్లి కాంగ్రెస్ నాయకులు

**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 17 :**
మాజీ మంత్రి, బోధన్ శాసనసభ్యులు పొద్దుటూరు సుదర్శన్ రెడ్డిని రెంజల్ మండలంలోని దుపల్లి కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువాతో సన్మానం చేపట్టారు. ఆదివారం నిజామాబాద్ లోని ఎమ్మెల్యే స్వగృహంలో నూతనంగా ఎన్నికైనటువంటి జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శిగా ఎండి హైమద్ నియమకం చేయడంతో మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామ అభివృద్ధికి నిధులను మంజూరు చేయాలని, తోడ్పాటును అందించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ఆరు గ్యారెంటీల్ల పథకాలు ప్రజలకు అందేలా చూడాలని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు సిహెచ్ రాములు, తాజా మాజీ సర్పంచ్ శనిగరం సాయ రెడ్డి, బాబన్న, గంగాదర్, నాయకులు తదితరులు ఉన్నారు.



## ఓబీసీ మండలాధ్యక్షుడుగా లచ్చవార్ నితిన్



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 17 :**
రెంజల్ మండల ఓబీసీ అధ్యక్షులుగా లచ్చవార్ నితిన్ ను నియమకం చేపట్టినట్లు ఓబిసి జిల్లా చైర్మన్ రాజ నరేందర్ గౌడ్ తెలిపారు. ఆదివారం నిజామాబాదు లోని మాజీ మంత్రి, బోధన్ శాసనసభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా ఓబిసి మండల అధ్యక్షుడు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రెంజల్ మండలం లోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. తనపై నమ్మకాన్ని ఉంచి బాధ్యతల అప్పగించిన ఎమ్మెల్యేకు, జిల్లా కాంగ్రెస్ నాయకులకు,మండల కాంగ్రెస్ నాయకుల కు, కార్యకర్తలకు కృతజ్ఞత అభినం దనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షు డు మోహన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకు లు అంతిరెడ్డి రాజిరెడ్డి, పులి శ్రీనివాస్, తాజా మాజీ సర్పంచ్ సాయ రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

## రెంజల్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరణ



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 17 :** రెంజల్ మండల పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా ఈ.సాయన్న ఆదివారం బాధ్యతలను స్వీకరించారు. అదిలాబాద్ ఠాణా ఒకటి నుండి బదిలీపై రెంజల్ ఎస్ హెచ్ వో గా వచ్చారు. గత నెలరోజుల కింద నుండి విధులు నిర్వహించినటువంటి ఎస్సై ఉదయ్ కుమార్ బదిలీపై వెళ్లిన నాటినుండి ఇంచార్జ్ ఏఎస్ఐలతో కొనసాగించారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు బదిలీపై వచ్చి బాధ్యతను స్వీకరించినట్లు ఎస్సై తెలిపారు.